# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.14.11.2025.**

## అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'షీబా'కు అంత్యక్రియలు

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ నందు సుమారు 08 సంవత్సరాల పాటు స్నీపర్ డాగ్ గా విశేష సేవలంధించి, ఈ రోజు ది.**14.11.2025**వ తేదీన అనారోగ్య కారణాలతో పోలీసు డాగ్ 'షీబా (09 సం.)' తుదిశ్వాస విడిచింది. ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు పోలీసు డాగ్ షీబా మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన షీబా భౌతికకాయానికి సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి. శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఎ.సి.పి. శ్రీ కృష్ణం రాజు గారు, హెడ్ క్వాటర్ ఎ.సి.పి. శ్రీ ప్రేమ్ కుమార్ గార్లు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు పోలీసు డాగ్ షీబా పార్ధీవ దేహానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

పోలీస్ జాగిలం " షీబా " ఇది లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందినది. ఇది ది.**12.12.2016**వ తేదీన జన్మించింది. దీన్ని మంగళగిరి శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.హెచ్.సి-1386, డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్సప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించడం, 08 సంవత్సరాల పాటు షీబా తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించుట ద్వారా వివిధ బందోబస్తులలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించిన షీబా ఈ రోజు ది.**14.11.2025**వ తేదీన అనారోగ్య కారణాల రీత్యా తుదిశ్వాస విడిచింది

* * *